జలకేళి దేలుచు । సరసుచెంత
జలమాడ వచ్చిన । లలితాంగు నగ్నిన,
సుందనునొకమహా । సుతునిఁ గాంచి

తే. మోహపరవశులై వారు । మునికుమారుఁ
గోర నాతఁడు కాదని । కోపగించెఁ
గాని నిన్నెలు సిగ్గునఁ । గాని చేసి
నున్నఁ గోపంబునన్ నదు । గిన్నవలల.

క. మీరు పిశాచము లగుఁ డని
వారికి శపియించె నంత । వారును వానిన్
గోరిన శపింతుఁ గావున
ఘోరపిశాచంబ వగుచుఁ । గూలుము నిప్పున్.

వ. అని ప్రతిశాపం బిచ్చి రంత వారు ముప్పురులు మువ్వురును మహా
పిశాచంబులై భయంకరరూపంబులతో నాసరోవరంబున కల్లంతద
వ్వుల నివ్వటిల్లునొక మఱ్ఱివృక్షంబు నాశ్రయించి క్రూరస్వభావం
బులతో విహరించుచుండి రది విని నృపాళిమౌళి జాలిం బడి పలు
వెఱంగులం బలవించుచు నాతులకురవస్త్రకస్వస్తచిత్తుండై యుండె
నంతఁ గొంతకాలంబున కనంతరంబ.

ఉ. శౌనకుఁ డన్ మునీశ్వరుఁడు । సర్వమహీతలతీర్థరాజముల్
గానఁగ నెంచి పోవుచును । గాశిప్రయాగము రామనాథముల్
లోనగు నెల్లభూములు న । లోలమతిం జని సేవఁ జేయుచున్
మానక తత్సరోవరస । మంచితఘోరవనంబు డాయుచున్.

వ. ఈ చోద్యదం బను నాసరోవరంబునం డిగి స్నానసంధ్యాద్యనుష్ఠానంబు
లు నిర్వర్తించుచున్న యవసరంబున.

శా. ఎంతో కాలమునుండి మానవుఁ డొకం । డేనిన్ భయభ్రాంతిమై
నెంతం జేరనికారణంబున వనిం । జేకూర కాహార మా
శాంతంబుల్ కడుమోప్రియ నాఁకటను బె । ల్లార్పుల్ దగన్ భూతముల్
సంతోసంబున వానిఁ జూచి తనిసెన్ । స్వాంతంబునం దెంతయున్.

ఆ. ఒక్క పెట్ట మిర్రింగ । నుంకించి వృక్షంబు
నుండి డిగ్గ నుఱికి । గంజుమిగిలి
వడిగ వడిగ ద్విజుని । కడ కేగునంతలోఁ
దత్తపోగ్ని వానిఁ । దగుల నేర్చె.

చ. ప్రళయమహాకృశానుం డనఁగఁ । బ్రస్ఫుట తేజముతోడ వెలుంగునా
ఖలసమిదంతకుండ దరియఁ । గా నయినం గలకంతశక్తియుం
గలుగక లోచ్చపోయి భయ । కంపితదేహముతోడఁ బిశాచముల్
తొలఁగఁగఁ బాఱె దూరముగ । దూరముగా సచలంబ రయంబునన్.

వ. అది యంతయుం గని యటనున్న రాజభటులు లబ్బురంపడి గొబ్బు
నం జని మాలిభూపాలునకు శోభించుటయు నతండు క్షత్రియజన
పరివృతుండై వచ్చి సరోవరంబున నిష్ఠాగరిష్ఠుండై యనుష్ఠానంబు
సేయుచున్న మునివరుం గని వాని పాదంబుల సాఁగిలిపడిన నతండు
వాని లేవనెత్తి సర్వవృత్తాంతంబును విని నీకుమారితల నెప్పటియ
ట్లొప్పునట్లు సేయుఁడు వగవకుండు మని యిట్లనియె.

స్రగ్ధర.

సీతారాముల్ వసింపన్ । సిరిగల దగు చుం । జెప్ప నాభధరిభూధ్రిం
బేతన్మాత్రంబు గాదా । యురవ్రనఁ గలుషం । బేగఁ దాఁ దూర్పుమోహై
పూతంబై పాటుగంగన్ । మునిఁగి హరిజపం । బుం దగం జేసి రేనిం
బూతత్వం బందిమన్స్త్రీల్ । పొదలెద రనుచుం । మున్ను నే వింటి వింటే.

వ. అని నతండతని కిట్లనియె.

తే. కనిన మాతృనఁ గాండ్రని । కడవ వచ్చు
నిప్పిశాచము లిప్పుడు । చెప్పినట్లు
చేయునే మీరు మాపయుం । జేసి కరుణ
వీనిఁ జరితార్థులం జేయ । విన్నవింతు.

వ. అనిన నతం డట్ల యగుఁ గావుత మని వానిపైఁ గొన్నిమంత్రాక్ష

తలును విభూతియుం జల్లి కిక్కుఁగునుసకుంగువాని దోడ్కొని
భద్రాచలంబున కేఁగి గౌతమీస్నానంబు సేయించి రామమం
త్రంబు వారి కుపదేశించి జపింపఁ జేయుచు శ్రీరామదర్శనంబున
కుం గొనిపోయి ముఖమంటపంబున నిల్పి ప్రార్థనం జేసె నట్లు
ప్రార్థించుచున్న సమయంబున రామమంత్రప్రభావంబున వారు
పిశాచరూపంబులం బెడఁబాసి నిజరూపంబులం గైకొని దివ్యతే
జోవిరాజితులై తేజరిల్లి రంత.

సీ. మాలిభూపాలక । న్యాళిసంతస మంది,
భక్తి నమ్మునిపాద్యుఁ । బ్రస్తుతించి
శ్రీరామపాదరా । జీవంబులకు మ్రొక్కి
కాంతయుఁగ మ్రొక్కఁగాఁ । గాయుమనిరి,
మునికుమారునిఁ దేర్చి । మునిచేతఁ జెప్పించి
చెప్పవలసినట్లు । చెప్పి తాను,
సుముహూర్తమున రాము । సముఖంబునం దన,
కాంతుల నిర్వురి । నాతని కిచ్చి

తే. పెండ్లి గావించి కళ్యాణ । వేదియందు
విభవవిస్తర మేర్పడ । విప్రవరుల
కెన్నయే దానము లొసర్చి । వస్త్రమీయ
వారు దీవించి గన్యకా । వరుల నంపె.

వ. శౌనకుండును వారి నాశీర్వదించి సంతసించుచు యథేచ్ఛం జనియె
నంత భూకాంతుం డారమాకాంతు ననుజ్ఞ వడసి పరివారసమే
తుండై నిజపురంబున కరిగి సకలమహీరాజ్యం బల్లున కర్పించి
తాను దపోవనంబునకుం జనియె నేతత్కారణంబున నటఁ బిశాచ
విమోచనతీర్థంబునాఁ దీర్థంబు సార్థకంబై పాపాపహం బయ్యె ననిన నైమి
శారణ్యవాసు లత్యంతానందంబునం బొంది మఱియు సూతు భ

ద్రాచలరామచంద్రోత్సవాదికంబును భక్తులచరిత్రంబులునుం జెప్పు మని సూతు నడుగుటయును.

—♦ ఆశ్వాసాంతము ♦—

చ. హరిహరభేద మింతయును । స్వాంతమునం గొననట్టిబుద్ధిచే
బరఁగుటఁ దుంగతుర్తికుల । పావనుఁ డానగసింహరాముఁ డా
సురుచిరభద్రిశైలరఘు । సోమున కింతసమీపమందు సి
ద్ధ్వనిఁ బ్రతిష్ఠ చేసె గుణ । వంతుఁ డశేషసుస్తుత నొప్పఁడే.

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్ర
పుత్ర సమారాధితవిబుధరాజ శ్రీపాద
కృష్ణమూర్తి కవిరాజప్రణీతం
బైన భద్రాచలరామ చరిత్రం
బను మహాప్రబంధం
బునందుఁ
జతుర్థాశ్వాసము.

శ్రీశ్రీశ్రీ



శ్రీ

భద్రాచలరామచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీరఘురామార్చనముం
సారెకుఁ గావించి భక్తి । జనవినుతుండై
కోరికె నెసఁగెడునరసిం
హారాయనిఁ బ్రోచుఁ గాక । హరి నిరతంబున్.

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు మహోన్నతిం గన్నభద్రాద్రిశ్రీరామభగవానునకు నిత్యనైమిత్తికోత్సవపరికారం బెట్టి దనిన.

——♦ నిత్యోత్సవస్వరూపకథనము ♦——

చ. తెలతెలవారుచుండఁగనె । దేవరభక్తులు మేలుకొల్పులన్
బలుకుచువాద్యఘోషములు । పల్కుచు మ్రోయఁగ నెల్లచోటులన్
లలితము గాగ గీతములు । లాస్యములుం బ్రసరింపఁ బెంపునన్
దలరి ప్రబోధసేవ లొగి । తంబొనరింతు రహర్ముఖంబులన్.

తే. మేటివాదిత్రములతోడ । నాటపాట
లడర నర్చకులును భక్తు । లనుసరింప
దంతధావనసేవ ని । రంతరంబు
సలుపుచుందురు శ్రీరామ । చంద్రునకట.

శా. పచ్చాకున్ మఱి పచ్చకప్పురము మేల్ । పత్రంబులున్ సంబరే
నర్చుల్ మల్లెలుమొల్లలున్ దగుసుగం । ధద్రవ్యముల్ గూర్చి సం
పచ్చైత్యంబుగఁ జేయ శైత్య మగున । ప్పన్నీటఁ దిర్వ్యాంజనం
బెచ్చం జేయుదు రిచ్చ నిచ్చలు జనుల్ । వీక్షింప సాక్షాద్ధరిన్.

క. కృతకర్మఫలోత్సవ మన
నతులితదానమును హోమ । మహరహ మచటన్
గుతుకమునఁ జేసి రాముని
నతిభక్తి భజించుచుండు । రర్చకు లెలమిన్.

మ. సనకేశుల్ భువనేశులున్ విధియు నా । శర్వుండు సర్వామరుల్
దపస్సులం జేరి భజింప లోకముల సం । ధానించు నారాయణుం
డప్పని నాగి రఘూద్వహుండగుచు నీ । హా బాలలీలామహో
త్సవముగ్నుండగు సర్వలోకములకున్ । సంతోషముం గూర్పఁగన్.

తే. అఖిలజగముల మాతకి । నరసి పోర్నఁ
దలఁచి తా జగద్రూపుఁ డై । తనయుఁ గాన
వదనమునఁ జూపుఁ దనరూప । మద్భుత యశ
నొప్ప నదియ జగత్స్వరూ । పోత్సవ మన.

తే. సూర్యచంద్రాగ్ని తేజము । సుస్థిరఁ జేయు
తనస్వరూపము జనులకుఁ । గనఁగఁ జేయఁ
గప్పురపునారతులతోడ । నొప్పుమిగిలి
హరి ప్రకాశోత్సవము నొందు । ననుదినంబు.

గీ. బాలభోగము పిమ్మటం । బరఁగు రాజ
భోగ మయినంత శ్రీరామ । మూర్తి కొలువు
దీరి యాయము వ్యయమును । దెలుపుచుండఁ
దనప్రభుత్వోత్సవముఁ జూపు । జనుల కచట.

క. కైవారంబులు సేయుచు
దైవారఁగ సంతసంబు । ధరణీసురు లా
కేవల రాముం గొల్తురు
దేవ మహారాజసేవ । చెల్లుచు నుండన్.

క. పర్యంకోత్సవ మనునది
పర్యంకమునందు శౌరి । పవళింపంగా
దూర్యములు మ్రోయుచుండగ
నిర్యంత్రితఁ మగుచునుండు । నిచ్చలు నచటన్.

ఉత్సాహము. జనకరాజపుత్రి తనకు । సరస సరసవాక్యముల్
తనియఁ బలుకుచుండ శౌరి । దత్పరుండు గాప్రునన్
మునుల ఘనుల నెల్లఁ బుచ్చి । ముచ్చటన్ చెలంగఁగా
ననువుమీఱు మైథిలిని । రంతరోత్సవం బనన్.

—* ఇతరోత్సవములు *—

సీ. పూర్ణిమాదినమునఁ । బురుషోత్తముఁడు భద్రి,
నగమునకుఁ బ్రదక్షి । ణముగఁ దిరుగు
నేకాదశీదిన । మే తేరఁ దూరుపు,
మండపంబున హరి । మసలుచుండు
సూర్యసంక్రమణంబు । చూపట్ట గుడిచుట్టు,
నూరేగు రాఘవుం । డు త్సవమున
సూర్యేందుసంగమం । బార్యసన్నుత మైన,
గుడిసేవ రాముస । కుం దలిర్చు.

తే. జన్మనక్షత్ర మరుదేర । జనకసూతి
పతి పునర్వసుమంటపా । భ్యంతరోత్స
వమున నొప్పును శుక్రవా । రమునరాత్రి
బడఁతితో సదనములమేడ । బంతులాడు.

తే. ద్వాదసులయందు రాముఁడు । త్తరమునందు
బరగునాద్వాదశీమంట । పమునయందుఁ
జేరి పరమోత్సవంబునఁ । జెన్నుమీఱు
భక్తవరులెల్ల సానంద । భరితులు గను.

సీ. వత్సరాదిని రఘు । వంశరత్నము కూర్మి,
పెండ్లికొమాళ్ళు । పేర్మిఁగాంచు
చైత్రాదినవమిని । జానకీకళ్యాణ,
పరమోత్సవం బగుఁ । బ్రస్తుతింప
వైశాఖపూర్ణిమ । భద్రగిరిని నర,
సింహస్వామి పెండ్లి । చెన్నుమీఱు
జ్యేష్ఠమాసంబున । జ్యేష్ఠాభిషేకోత్స,
వములు రామునకొన । ర్పంగఁబడును.

తే. పరఁగునాషాఢపూర్ణిమ. । పురిఁ బ్రదక్షి
ణం బొనర్చుచు రంగమం । టపముఁ జేర
వచ్చురఘురాముఁ డవల శ్రా । వణమునందుఁ
బరఁగుగోకులాష్టమి నుట్లు । పండు గగును.

చ. నభమున శుక్రవారములు । నల్వగునప్పుడు కంచుకంబులన్
విభవముతోడ సీత కిడి । వేలకువేలగువాని నన్నిటిన్
బ్రభఁ జనుపుణ్యకాంతలవ । రంబుగఁ జేయుదు రాశ్వినంబునన్
బ్రభవము నొందుదేవినవ । రాత్రములున్ మఱి ధర్మదీపముల్.

తే. కార్తికాదిని ద్వాదశి । గలుగ నపుడు
హరి జగన్మోహనావతా । రాప్తి నలరఁ
పూర్ణిమను రాత్రి శ్రీహరిఁ । బూజ చేసి
జ్వాలతోరణోత్సవమును । సలుపుచుంద్రు.

తే. మార్గశీర్షమునందును । మఱియుఁ బుష్య
మాసమందు ధనుర్మాస । భాసురోత్స
వంబు నధ్యయనోత్సవ । మింబుమీఱు
స్యందనోత్సవ మెంతయు । నంద మొసఁగు

తే. మాఘశుక్లమునఁ బౌర్ణ । మాస్యదినము
నందు హరికి సహస్రఘ । టాభిషేక
మాచరింతురు ఫాల్గుణ । మాసమునఁ బూర్ణ
మాసి డోలోత్సవం బగు । భాసురముగ.

వ. మఱియు దశావతారోత్సవాద్యనేకోత్సవంబులారామదేవునకుఁ గావింపఁబడుచున్నవని రామమంత్రప్రభావంబునఁబ్రస్తుతిం గాంచిన సనాతనాఘనాశనభక్తుల చరిత్రంబులు కొన్ని చెప్పెద నాలకింపుఁ డని యుల్లసిలెను.

—♦ రామభక్తుల చరిత్రము ♦—

సీ. పార్వతీదేవి మునుఁ । బ్రఖ్యాతిఁ గాంచుట,
తారకమనుమహ । త్వమునఁ గాదె
వల్మీకభవుఁడు చెప్పి । వాచంయముఁడౌట,
తారకమనుమహ । త్వమునఁ గాదె
హనుమంతుఁడెప్పుఁడు జా । వనివాఁ డగుట,
తారకమనుమహ । త్వమునఁ గాదె
గుణభూషణుఁడు విభీ । షణుడు పేర్గాంచుట,
తారకమనుమహ । త్వమునఁ గాదె.

తే. వారణాసీపురంబు ప్ర । వర్త మెల్లఁ
గాక లోకంబులం గల । లోకులెల్ల
ముక్తి సీమంతినీకుమా । రులుగ నగుటఁ
దగుట తారకమనుమహ । త్వమునఁ గాదె.

వ. అట్టితారకమంత్రప్రభావంబున ధన్యులైనవారిలో నగ్రగణ్యుండు వాల్మీకి వానిచరిత్రంబు పరమపవిత్రం బని మఱియును.

—♦ వాల్మీకిచరిత్రము ♦—

చ. కలఁ డొకబోయ కాననము । కాపురమై తగ నాలుబిడ్డలం
గలిగి ఖలస్వభావుఁడయి । కారడవిం గలజంతుకోట్లకుఁ

దెలియఁగ గాలమృత్యువయి తెక్కలికాఁడయి తెర్వు గొట్టుచున్
బులులకు జంక కెల్లపొల ముల్ చని వచ్చుచు నిచ్చ పెంపునన్.

క. మృగములను జంపి తినుచును
మృగయుండై వాఁడు కత్తు లీటెలు నమ్ముల్
తగఁ దాల్చి వనచరుండై
పొగ రెక్కినవృషభ మట్లు పొంపిరి వోవున్.

వ. ఇట్లున్నంతఁ గొంతకాలంబునకు నొక్కనాఁడు.

ఉ. దేశములెల్ల మెట్టుచును దివ్యమునీంద్రులు కొందఱవ్వనో
ద్దేశపథంబు పట్టి చను దెంగని క్రూరకిరాతుఁ డొక్కచోఁ
గోశమునుండి ఖడ్గమునుఁ గొంచు చరుచెంచి యముండు వోలె సం
దేశము చేసె నిల్వుఁడని చెప్పరె మోపము నట్లవాకులన్.

క. మునివరులు కలఁగి కలఁగక
చనుచుండిరి దారి పట్టి జంకొకయింతే
మనములను నిలువఁ బెట్టక
తనువులపై నాస్థ లేని తాపసులగుటన్.

చ. లగుడము త్రిప్పుకొంచుఁ గిర లాఘవ మేర్పడఁ బెదికొండనాఁ
దగి తనుకాంతిఁ జీకటుల దార్కొనఁ జేయుచుఁ బెద్ద పెట్టునన్
బగులఁగ నొండ లార్చుచును బాపకిరాతుఁడు దారి కడ్డమై
దెగి పడి వారిపైఁ గవిసె ధంధమిశబ్దము పుట్ట మెట్టుచున్.

క. పరవస్తు ద్రొక్కికొంచుం
బరతెంచెడువానిఁ జూచి పరమర్షు లెదన్
బరిశాంతిఁ గాంచి సాంత్వన
పురస్సరంబుగఁ బలికిరి బోయకుఁ దెలియన్.

క. మునులము మాదెస నేమియుఁ
గొన నుండవు చిప్ప కట్టె గోచియుఁ గాకో

వనచర నిక్కము చెప్పితి
మనుమానము లేదు చూడు । మని చూపి మఱిన్.

వ. కొంత శాంతించి యున్నవానిం గాంచి నీ వెవ్వండవు నీవృత్తాంతం
బు సెప్పు మనుటయు నతండు తనవ్యాఘ్రరూపంబు విడిచి మను
ష్యుండై.

ఆ. కావిపుట్టగోచిఁ । గట్టినజడదాను
లారా! నేను వ్యాధు । లందుఁ జేరి
నట్టివాఁడ నిందు । నాలుబిడ్డలతోడఁ
జెల్లి కాపురంబు । సేయుచుంటి.

ఉ. పందుల లేళ్ళ దుప్పులను । బట్టి వధించి తదీయమాంసముల్
తిందుము నేను నాప్రజలు । లేవడి మా కొకయింత లేదు నే
నెందఱినో వధించి ధన । మెంతయు సంతన చేసి యుంటి నా
ముందరఁ బడ్డప్రాణు లెవి । ముందరఁ బడ్డవి లేవు చూడఁగన్.

చ. పదుగురు వచ్చుచుండి రొక । బారువ సొమ్ము గణించుకొందు నం
చెద ముద మంద నేఁ డిచట । నే మిము గోచుకొనంగ నడ్డితిన్
దుద కది వృథ్య మయ్యె నొక । దొడ్డపుగంజికి నైన మీకడన్
గుదురక పోయె రిత్త చనఁ । గోపన నాసతి యేమి చేయునో.

వ. అని పలుకుచున్నంత మునులు వానిం గరుణింప నెంచి కనికరంబు
తో నిట్లనిరి.

శా. ఆలిం బిడ్డలఁ బ్రోవ నే కద కిరా । తా యన్ని ప్రాణంబులన్
లీలం దీయుచునుంటి ప్రత్యహము పో । లె న్నిక నీపాపముల్
పాలం దంగలరే భవజ్జనులు నీ । పాలం బడం గల్గునో
పోలం జూచి వచింపు మన్న దురితా । త్ముం డక్కిరాతుం డనున్.

తే. ఇంటికిం బోయి వచ్చి నే । నింతలోన
మీకుఁ జెప్పెద నంతకు । మీరు నిలిచి

యుండు డని మిమ్ము వేడుచు । నుంటి ననుచు
నాజ్ఞ గొని పోయెఁ దమ యింటి । కతఁడు వడిగి.

వ. పోయి తనయింటియాబిడం బిలిచి యిట్లనియె.

తే. ఓసి పెండ్లామ! మృగముల । నేసి తెత్తు
ననుదినంబును మీకును । జనులఁ జంపి
వత్తు నాపాపమున నీవు । వంతు గొందె
యనుడు వానికి వనిత యి । ట్లనియెఁ గనలి.

ఆ. జనులఁ జంపి తేతొ । చంపక తెత్తువో
యెవరికొఱకుఁ దీని । నెట్టు లైన
తెచ్చుపనియు నాకుఁ । దెచ్చినదానిని
వండి పెట్టు పనియు । నుండె నదియు.

వ. ఇంతియ కాని నేను నీచేసినపాపంబు పంచుకొనుదానం గా నని నిస్సంశయంబుగం జెప్పిన నప్పుడు తన్నకొడుకును తనూజాతులం బిలిచి దాని నడిగిన ట్లడిగిన వారు నట్ల చెప్పుటయు నట్టివాఁడైన నతండు మహామునీంద్రదర్శన స్పర్శన సంభాషణంబులం జేసి వైరాగ్యవంతుండై సంసారంబు నిస్సారంబని రోసి తనమనంబున.

చ. జనుల వధించి తెచ్చి ధన । సంచయ మిచ్చిన నాలుబిడ్డలున్
దినుటకు నుందు రంట మఱి । దేనికిఁ గానియు నుండ రంట యి
ట్లనువరి యుంటసంసృతి సు । ఖానహమంచుఁ దలంచి యెట్టి కై
ఘనతర పాతకంబులను । గట్టుకొంటినె యొనరించితి గదా.

ఉ. చాటలు గొట్టితిం బ్రజకు । బాధ యొనర్చితి నెల్లవేళలన్
మేటులఁ జేద నాడితిని । మీరగులు గానక సాధుజంతులన్
గోటులఁ దున్మితిం బసుల । గూఁ మఱిపక్షులనున్ యముండు నై
పాటిలిలిన్ మహాఘములు । పాలయిపోతి నిఁ కేమి సేయుదున్.

ఉ. ఎన్నియొ పాపకార్యముల । నే నొనరించినవాఁడఁ గావునన్
నన్ను జముండు పట్టుకొని । నాలుకఁ గోసెడి గ్రుడ్లు తీసెడిన్
వెన్నెముకల్ సడల్చెడిని । వ్రేసెడి నిప్పుల ముప్పు దెచ్చెడిన్
జెన్నటినై మహావ్యథలఁ । గెందఁగఁ జేసెడి దుష్టజన్మముల్

క. నా కిట్టినారకాఘులు
గాకుండఁగ జేసికొనెడు । గతి గలదొక్కొ-
లేకుండ లేదు మునివర
లాకడఁ గల రాశ్రయింప । నగు నిపు డనుచున్.

వ. వడివడిం బఱతెంచి వారిపాదంబుల వ్రాలి నే బాలిశుండ న న్ననుగ్రహింపుఁ డని ప్రార్థించుచుఁ బశ్చాత్తాపతప్తుం డగువాని దైన్యంబునకు వగచి వానిం గరుణించి.

ఉ. చింతిలఁ బోకు మీఁపు మును । చేసినదానికి మానసంబునన్
జింత మొనర్చి శుద్ధుఁ డని । చెప్పఁగ నొప్పితి విప్పు డేము నీ
స్వాంతము దేర మంత్రము నొ । సంగెద మందున నిందు నందునన్
జింతలు దీర సద్గతులఁ । జేరఁగ నయ్యెడు నయ్య చయ్యనన్.

వ. అని వానిం జరితార్థుం జేయం దలంచి రామమంత్రోపదేశంబు సేయువారై వ్యాధుండు గావున వ్యత్యయంబు గావించి మరా యని యుపదేశించి దీని నజస్రంబు జపించుచుండు మని బోధించి యథేచ్ఛం జని రంతఁ గిరాతుండును విరాగి యయ్యెఁ గావున నాహారనిద్రాదులం బరిత్యజించి యమ్మహారణ్యంబునం దొకగిరిగ హ్వరంబున నొరు లెఱుంగకుండ నాసీనుండై.

పంచచామరము. మరా మరా మరా యటంచు । మానకెల్ల వేళలన్
బరాత్పరుం బరాపవాద । భంజనున్ నిరంజనున్
నిరంతరంబు స్వాంతమందు । నిల్పి పొల్పు మీఱఁగా
నిరామయుండు నై జపించె । నిత్యనిర్వికారుఁ డై.

వ. ఇట్లు పరమనిష్ఠాగరిష్ఠుండై కిరాతశ్రేష్ఠుండు తనపైఁ బుట్టలు వాఱ నేండ్లు పూర్ణంబుగా రామమంత్రానుష్ఠానంబు గావించి తత్ప్రభావంబున మహానుభావుండును మహామునీంద్రుండును నిఖిలవిద్యావిశారదుండును బ్రహ్మతేజోవిరాజితుండును త్రిభువనైకమాన్యుండును ధన్యుండునై వల్మీకభవుఁ డనుపేరఁ బరఁగుట జేసి వాల్మీకినా మహాకవియునై భరద్వాజాదిశిష్యులం గూర్చుకొని పేర్చినపైనాగ్యంబను భాగ్యంబునం దేలి పాత్రుండై పూజ్యుండై నవిష్ణుసాయుజ్యంబు నొందె నమ్మహానుభావుండు.

ఆ. పుట్టలోన నున్న । పుడు నారదుండు వచ్చి
పృథివి రాముఁ డనఁ । గరంచు నంచుఁ
దనకుఁ దెలిపి పోవఁ । దలఁపోసి తలపోసి
రామచరిత మెల్ల । వ్రాసెఁ గృతిగ.

మ. అది రామాయణ మేడుకాండములతో । నారామవృత్తాంత మ
య్యాదియెల్లం గలదై మహామహిమ గా । యత్రిమహామంత్ర సం
పదకుం దావలమై సమస్తజనసే । వ్యంబై జగత్పావనం
బదనంబై పరమార్థదం బయి ధరన్ । లక్షింపఁగా నొప్పెడున్.

ఉ. ఆది కవీశ్వరుం డతఁడ । హర్నిశమున్ హరిసేవ సేయుచున్
మోదముతోడ శిష్యగణ । ముల్ గొలువం జని భూతలంబునన్
బాదయి రామదేవుఁడు ప్ర । భంజనుదేశము లెల్ల మెట్టుచున్
వాదము చేసె భద్రగిరి । వాసికి నెక్కు నటంచు సన్నిటన్.

వ. అని చెప్పి మఱియును రామమంత్రప్రభావంబున నారదమునీశ్వరుండు భక్తాగ్రేసరుండై బ్రహ్మమానసపుత్రుండై త్రిజగజ్జనస్తోత్రపాత్రుం డయ్యె నతనిచరితం బెట్టిదనిన.

—♦ నారదుని వృత్తాంతము ♦—

తే. తొల్లి యొకపీఁట వేదవా । దులగృహమున
దాసియై యుండుదానికిఁ । దనయుఁ డగుచు

బాలకుఁ డొకండు యోగులఁ । బరిచరింపఁ
దలఁచి వేదవాదులయాజ్ఞఁ । దల ధరించి.

వ. ఒక్కవానకాలమున నదరి యోగులకడఁ జేరి వారికిఁ బరిచర్య సేయుచు వారియెంగిలిమెతుకులు భుజించుచు వారిపాదంబు లొత్తుచు వారిమ్రోల నెల్లకాలంబు నిలిచి సేవించె దానికి వార లానందించి వానికిఁ దారకమంత్రోపదేశంబు చేసి చనిరి వాఁడును మంత్రప్రభావంబున నిజస్తమోగుణరాహిత్యం బగు శుద్ధసాత్త్వికభక్తిం గలిగి హరిసేవాపరాయణుండై నిజగృహంబున కరిగి తల్లికి నమస్కరించి యామెయుపలాలనంబులఁ దేలుచుండె నంత.

ఉ. ఆతనితల్లి వేదవిదు । లంచును మెలఁగుచు నూడిగంబులన్
బ్రీతి నొనర్చుచున్ విడక । రేపును మాపును భక్తి నొల్చుచున్
జేతము లుల్లసిల్ల నట । చేయుచు నొక్కత్రియామఁ జీకటిన్
బీ తన కేగుచుండ నొక । భీషణసర్పము ముట్టె ముట్టినన్.

తే. వ్యాళవిష మగ్ని వోలెను । బ్రజ్వరిల్లి
దానిమే నెల్లఁ గాల్చి । తత్క్షణంబ
త్రెళ్ళఁ గాఁ జేసెఁ బ్రాణముల్ । తెగిన తల్లి
నరసి దాసీసుతుం డాత్మ । నడలుకొనక.

వ. దాని కగ్నిసంస్కారంబు గావించి సర్వసంగపరిత్యాగంబగుటకు సంతసించుచు నుత్తరాభిముఖుండై పోయి పోయి యొక్కమహారణ్యంబునం గూరుచుండి శ్రీరామమంత్రాధిదేవతనంతరంగంబునం దిడుకొని జపించి ప్రార్థించుచుండునంతఁ గొంతవడికి నొక్కదివ్యపురుషుం డెదుటం బొడకట్టినట్లున్న నతం డతని నెఱుంగం జాలక తద్దేవదేవు దివ్యాకారంబుఁ జూడ నెంచి మఱియునమ్మనుధ్యానతత్పరుండై యున్నంత నశరీరవాణి యిట్లనియె.

ఉ. ఏటికి నీవు న న్నరయు । విచ్చ్చమొయిం గడు వెచ్చనార్చుచున్
మాటికి మాటికిన్ వెలివి । మారుని పన్ని నగం దోగుచుండు. నీ
పాటికి మాను మీభవము । భావము పూతకు మనకెక్కని
మన్నాట నిజంబు మీఁదటి భ । వాంతరమానసు ఫలించునంతయున్.

వ. అని యూరకున్నంత నతండు చింత దక్కి కామక్రోధాముల నడంగం ద్రొక్కి నిరంతరసంతోషభరితాంతరంగుండై విషయవిరక్తుండై కాలంబున కొంకక సూచుచు మంత్రధ్యానంబు సేయుచున్నంత కొంతకాలంబునకు నాయువు మొనసిన దానంగున మృత్యువు పొడచూపుటయు నతండు పంచభూతమయంబై కర్మరూపం బైన తన దేహంబు విడిచి కాలాంతరంబున బ్రహ్మదేవుని మానసపుత్త్రుండై పుట్టి నారదుండను నామంబు వహించి లోకవర్తనుండై సర్వకాలంబును సప్తస్వరసమంజసంబగు వీణాగానంబున విష్ణుదేవుం గీర్తించుచు నిచ్ఛాప్రకారంబున నెల్లెడలం బరిభ్రమించుచు నిరంతరసంతోషపరిపూరితస్వాంతుండై యున్నాఁ డని చెప్పియు.

శా. దాసీపుత్త్రుఁడు నూవె నారదుఁడు నౌ నీక్ । ధన్యాత్ముఁడై రామమం
త్రాసక్తిం గొని బ్రహ్మపుత్త్రుఁడగుచున్ । మార్గంబునం బొందె సం
త్రాసం బింతయు లేక సర్వజగముల్ । దర్శింపఁగా జాలి స
న్యాసం బే వర మంచుఁ జాటె నయ్యని । త్యక్తస్థాయుండై నెక్కొనెన్.

ఉత్సాహము. అతఁడు భద్రగిరిని పెక్కు । లహము లుండి రామునిన్
నుతి యొనర్చి పేర్చి మహతి । నూతనప్రసంగతిన్
సుతులు మేలగించి మదికి । సుఖ మొసంగఁ గా జగ
న్నుతము గాఁగఁ బాడుచుండు । నోప్ర లెల్లఁ బోవఁగన్.

ఉ. నారదమౌనిచంద్రుఁ డొక । నాఁటికి నేనియు మౌన కుండగాఁ
గోరిక నొక్కతీర్థమునఁ । గుర్కుచు భద్రగిరిన్ బాడుచున్

నారము లెన్నియే నచట । వర్తిలుచుండిన కారణంబునన్
నారదతీర్థ మెప్పెసగె । నారసుతం బరమార్థదాయియై.

తే. అతఁడు రామునిముఖమున । ప్రాంతరమున
ననిశ మొకచోటఁ గూర్చుండి । హరిభజనము
మహతి గానంబుతోఁ గూడ । నహరహంబుఁ
బాడ నచ్చోటు ఫలదమై । ప్రతిభఁ గాంచు.

చ. సురముని యొక్కనాఁడు కను । సొంపలరార సుతుల్ లగించి భా
సురముని దేవగానమును । జూపుచు శ్రీహరినిం భజించుచో
సురపతియున్ సురాసురులు । చూడఁగ వచ్చి నుతించి రమ్మునీ
శ్వరు నట రామకీర్తనము । జన్మ మనంతఫలప్రదం బగున్

వ. మఱియు సనకసనందనప్రభృతు లెందఱో మహాత్ములు గలరు వా
రందఱు రామభక్తులై భుక్తిముక్తులం గాంచి రనంతరంబ కలియు
గంబున రఘునాతను లయ్యును సనాతనులం బోలినభక్తాగ్రేసరు
ల చరిత్రంబులును జెప్పెద నవధరింపుఁ డని యిట్లనియె.

—♦ పోకలదమ్మక్క చరిత్రము ♦—

తే. భద్రగిరి కింతలోపల । భద్రిరెడ్డి
పాలెమను గ్రామ మగు నందుఁ । బరమభక్త
రాలు పోకలదమ్మక్క । యనెడుసాధ్వి
కలదు నిప్పచ్చరంబునఁ । గప్పపడుచు.

ఉ. ఆయమ యొక్కనాఁడు తన । యారసపుత్రునితోడఁ గొండకున్
బోయి వనప్రదేశమునఁ । బుల్లల నేరుచుఁ బిల్లవాఁ డెటో
పోయిన వానినిన్ వెదకి । ప్రొద్దుగునంతకుఁ గాన కార్తయై
యోయి కుమార యెందరిగి । పోయితివా గదె యంచు బిల్చుచున్

ఆ. ఓయికన్నతండ్రి । యోకుమారక రావె
యొందుఁ బోయి తనుచు । నింక వాఁగు

బిలుచుచున్నయప్పుడు । పలికె నో యని రామ
చంద్రుఁ డక్కుమార । చందమునను.

చ. పలికినచోటికిన్ వడిగఁ । బాఱి కుమారునిఁ జూడఁ గాన క
త్తలమున నింద్రనీలముల । దగ్గరచుట్టము వోలెఁ దేజునన్
వెలిగెడుమేచునన్ దసరి । వేడుక గోడిక రెత్తఁ బమ్మెడున్
వెలఁదియుఁ గొల్వ నున్నరఘు । వీరునిఁ గన్గొని వింత నొందుచున్.

వ. తనమనంబున.

ఆ. ఇన్నినాళ్ళనుండి । యీవనగృహంబున నేను
వచ్చుచుంటిఁ గాని । వాసి మీఱు
నిట్టివిగ్రహంబు । లెన్నఁడుఁ జూచి నే
నెఱుఁగ వింత యయ్యె । నిడుపు నాకు.

ఆ. రామచంద్రుఁ డితఁడు । గ్రాలుచుండెడు నతఁడు
విందు నాతఁ డేమొ । వెలఁది సీత
యేమొ కడల నున్న । యితఁడు లక్ష్మణుఁ డేమొ
యవలఁ దెలిసికొందు । ననుచు నాఁడు.

వ. తనకుమారుండు తప్పిపోయిన కారణంబున వ్యగ్రహృదయయై
కొడుకా కొడుకా యని పిలుచుచుం దిరిగి పోవునంత.

శా. ఓహో నే నిట నుండ నన్నరయ కీ । వెందుఁబోయితివి చోఁ జూడఁ బో
నూహింపఁ దేటికి రమ్ము ముందరికి నా । యుత్కంఠ నంబాలుఁ దే
దేహాయాసము కాక మెల్లి మనినన్ । దిక్కుల్ విలోకించి సం
దేహంబందుచు శోక మైనకడకున్ । విచ్చేసెఁ బుత్రభ్రమన్.

ఆ. అచటఁ బొంటివిగ్ర । హంబులు గనఁబడెఁ
గాని కొడుకుజాడ । గానఁ బడమి
దద్దరిల్లుచున్న । దమ్మకడకుఁ బోల్చి
రామచంద్రుఁ డనియె । రమ్యఫణితి.

ఉ. రాముఁడ నేను నీ విటులు । రాఁ గని నిన్నుఁ బ్రసన్నదృష్టిపై
నోమగ నిట్లు పల్కితి నో । హా యనిసితనయుండు వోలె నో
భామిని నీ కుమారుఁ డిదె । వచ్చెడు నీ పిట నన్నుఁ గొల్చినం
గామితముల్ ఫలించు నని । కానఁగ వచ్చెను దొంటియట్లుగన్.

వ. దమ్మక్కయు నమ్మహాత్ముని దర్శనంబు దనకు స్వప్నంబు వలెం దోఁచినం దోషసిచందంబున డెందంబు కొందలం బందఁ గొంతవడి విస్మయపడి నిశ్చేష్టయై నిల్చియుండి కొండొకవడికిఁ దనమనంబున నతండు పరమేశ్వరుం డని నిశ్చయించుకొని షోడశోపచారంబులం బూజించి నివేదించుట కేమియు లేమి నట నున్న తాళవృక్షంబుఁ దిలకించునంతలో దానినుండి ఫలం బొండు క్రిందంబడిన దాని నత్యానందంబునం దెచ్చి నైవేద్యంబు గావించి ప్రదక్షిణ నమస్కారంబు లర్పించి సంస్తుతించి ప్రసన్నవదనుం డైయున్న రామునను వసతి కొఱకుం దోడుకొని పల్లెకుం జని యందు గ్రామణి యైనభద్రారెడ్డి యనువానికి నావృత్తాంతంబు చెప్పిననతండును భక్తుండు గావున సీతారాములకు నట నొకదేవళంబు గట్టించె దమ్మక్కయుఁ బ్రతిదినంబును భద్రశైలంబునకుం జని రామభద్రు నర్చించి తాళఫలంబు నైవేద్యంబు సేయుచుండె నాతాళవృక్షం బిప్పటికి నాదేవాలయంబున నంటి యుంటిపోయున్నది కానంబడుచుండు.

తే. ఆవల నొక్కనాఁ డల్లద । మ్మక్క తనదు
చిన్నికూఁతును రాముని । సేవ సేయ
నింట నిడి తాను బొరుగూరి । కేగి వెచ్చ
మేసియొక కార్య మాయమ । కేగు దేర.

—♦ దమ్మక్కకూఁతునకు రాముఁడు దర్శనమిచ్చుట. ♦—

వ. అంత నాబాలికామణియు నానాఁడు తమయింట నున్న సిద్ధాన్నంబు గొని పోయి స్వామిదర్శనంబు చేసి యన్నంబు నివేదించి స్వామిని

ప్రార్థించె నెంతప్రార్థించినను రామభద్రుని దాయన్నం బారగింప
రాఁడయ్యె నయ్యెడ నాబిడ్డయు.

క. నాతల్లి కొట్టు నన్నుఁ
నాతండ్రి! రామచంద్ర! । నాయసురున్నం
బితీరునఁ గొనకుంటివి
నాతప్పు మనసు గనక । నగ తెలుపఁగదే.

తే. అనుచు వేడుము బలిమాలి । పలుకుము పలుకుము
రమ్ము రమ్మని ప్రార్థించి । రామచంద్రుఁ
డనుము నీవను మాట విను । చున్న యట్లుండె
వెక్కి వెక్కి యేడ్చుచుఁ జాల । వెతలుఁ బొందెను.

వ. అంత సీతాకాంతుండు ప్రత్యక్షంబై వచ్చి యన్నము దోడితెచ్చి
కారుణ్యమునం బెట్ట తా నాయన్నం బంతయు నారగించి దాని నం
పిపుచ్చె నిట్లు కొన్నిదినంబు లరిగినప్పుడు దమ్మక్క వచ్చి తండు
లంబు లింట లేకుంటఁ జేసి తనమునఁ గొంది ఝల్లసిమె.

తే. ఊరి కేఁగెను నాఁటి కంటె । నుండ జాల
బియ్య మే నుయ్యెఁ సి కిన్ని । యుయ్యె నోప
చెప్పు మన రామనాము । చెప్పె నిజము
దాసి నమ్మక దమ్మక్క । తనయ కనిగి.

వ. తాగ్రామణగావింపుమని పరీక్షింపఁగోరి తానాఁనాఁడుఁగనకన్నియతో
భద్రశైలంబునకుం జనినంత బాలికామణి యెప్పటియట్లో గిరం
బిడి నాపదు మనిన స్వామి సాక్షాత్కరింపకుండె నపుడు దమ్మక్క
దానింబట్టి తిట్టి కొట్టుటయు నాబిట్టి యేడ్చుచు.

తే. ఎట్టి దప్పు నీవు నాపదు । దేను బెట్ట
నింతకును నేఁడు నాపడ । వేటి తండ్రి

యమ్మచే నన్నుఁ గొట్టించి । తయ్య యిట్లు
నీకుఁ దగునయ్య దూర కిది । నీతి యయ్య.

శా. నాచే నన్నముఁ దిన్న నీ విపు డెదన్ । న్యాయంబు వాటింప కీ
ట్లీచక్కిన్ గలగొట్ల నన్ బలుకఁగా । వేమారు నీచెద మో
హా చెల్లా! యిది నీకు ధర్మ మగునె । కొక్కనాకుమాయమ్మచే
నీచత్వంబును నింద యుక్తి మాతియు గా । నవిట్లు చూ తక్కటా.

వ. అని తల్లి గొట్టిన దానుఁ గొట్టుకొని యేడ్చుచున్నతఁడు కృపాత
రంగితాంతరంగుండై తాలస్యనామకుండగు శ్రీరాముండు దాని
మోలాంగాలించి నమ్మిక నుడివి నిజాబు సెప్పి యొప్పించి వారి
ననుగ్రహించి యిట్లు చేయు నంతఁ గొంత కాలంబునఁ గబీరుండను
నొక భక్తుండు రామము తత్ప్రభావంబున ముక్తుండయ్యె నతనిచరి
త్రంబు చెప్పెద నని యిట్లనియె.

—♦ కబీరుదాసు కథ. ♦—

మ. జగతిన్ మున్ను కమాలునా నొకఁడు సా । జ్జాబీబియన్ తన్వితో
దగ సంసారము సేయుచుండి ఘనుఁడై । తళ్లక్కి మ్లేచ్ఛుండ యై
య్యుఁ గోవింద భక్తి మాయన్ మెలఁగుచున్ తం। డ్రాక్కన్న కాంతారమ
ధ్యగుఁడై యుక్కివై నేళ్ళుచున్న శిశువుం । దర్శించి హర్షించుచున్.

తే. తనకు సంతతి లేదని । తలఁచి యిట్టు
తనకు తన్మాత్ర కిత్తుఁ । డెనయ యనుచు
దిక్కుమాలిన వానిని । నక్కుఁ జేర్చి
చేకొని గృహంబు నిండ్రితి । జెన్నువిరాలు.

వ. ఇట్లు కమాలు కొడుకు నెత్తి జబ్బాబీబికిచ్చి సినిం బుత్రునిఁగాఁ
బెంచుకొమ్మనిన నక్కొమ్మ సమ్మతించి వానిం గైకొని పెంచి
పెద్దవానిం గావించి కబీరను నామంబునం బిలుచుచు సంతసించు
చుండె నంత నతండెదేండ్లవాఁడై యున్నప్పుడు రామానందుండను

నుక్కయోగీంద్రుఁ డార్యభక్తిఁ గంబున నట వచ్చి యొక్కచోఁ
గబీరుం గాంచి వీఁడు మహాత్ముం డగు నని యెన్నంచి వానికిఁ
దారకమంత్రోపదేశంబు చేసె నది యెట్లనం గబీరుండును.

ఉ. తారకమంత్రచింతనము । తప్పక యెప్పుడు నెమ్మనమ్మునన్
దీరి మెలంగుచుండుటను । దేవ నేను ... లేనియట్లు
ధారుణి వెల్ల వానివలెఁ । దాఁ గనుపించుచు ... లన్
గోరిక నున్న బంధుగుల । కుం ... నయ్యె నయ్యెడన్.

తే. నాపితలిదండ్రు లెవ్వరు । ...
నేసి దాన జీవనయాత్రఁ । జేసికొను
వారు గొప్ప ... । ... నప్పుడు
నిలువ ... చేసి । ...

వ. కబీరుండు భక్తిపరవశుండు గాక ... దినములు ...

సీ. ఒకచోట వెలితియు । ... వెలితియు,
... । నాక్క ...
... । ...
... । ...
... । ...
... । ...
... । ...
... । ...

తే. దానఁ జింతించుచు నతఁడు । ...
విప్రుఁ డొకబ్రాహ్మణుఁ డగు । వేడ్కవచ్చి
వనమును జూచి సీ ! యని । ...
గలహము ... దూషించు । ...

వ. కబీరుండు దానికి నిలువగకి నీరుఁ దోచిన ప్లసును మనినవన్కహా
నా బ్రాహ్మణుఁ [illegible].

క. ఓరీ గవ్వాను మారను
సారము లే [illegible] । [illegible] నా
కూర కీడు [illegible]
మారుఁడు [illegible] యె । మా[illegible]మునకే.

వ. అనిన బ్రాహ్మణుఁ [illegible] వాసిం [illegible].

తే. తురక నా [illegible] । [illegible]
నేను [illegible] । [illegible]
వాఁడు [illegible] । [illegible]
వేఁడ [illegible] । వేషమునను.

క. వేఁడిన రామార్పణ [illegible]
యోడక వాఁ డిడుఁగఁ బోయె । [illegible]
కూడక రాముఁ దలంపఁగ
గోడ దోలంగించి [illegible] । [illegible].

వ. అని ఫకీరు దూషించుచు బలికిన [illegible] తేఁ నాని [illegible].

మ. హరినా [illegible] । [illegible]
కరుఁ [illegible] । కా లన్ను [illegible]
బరమాత్ము [illegible] । [illegible] గాని నీ
వరు [illegible] భేద [illegible] । [illegible] గనం గల్గునే.

క. నీ వన నే నన వాఁ డన
గా వే ఱని తలఁప [illegible] । గతి యొక్కండే
నీవును నేనును వాఁడును
దేవుని ప్రతిబింబ మనుచుఁ । దెలియఁగ వలయున్.

వ. అని బోధించిన గోపన్న ఫకీరు [illegible]సంబున నారసం [illegible] నేరక

వానిఁ ద్రోసి ద్రోసంబు నాకు వాసితల్లికడ కేఁగి లేనిపోని వెన్నియే
నిం జెప్పి కోపం బుప్పతిల్లం జేయుటయు నామె కుమారుదెస
నాగ్రహించి నిగ్రహించుచు రోఁజుచపేటంబులు వ్రేసి వ్రేసిన నవి
క బీరునకుం దాఁకక ఘగరునకుం దాఁకె దానికి నివ్వెఱపడుచు బీబీ
తనకుమారుఁడు మహానుభావుఁడు గాఁ దలఁచి వానిం దడవి చూచె
నంతలోన.

ఉ. నల్లనిమేను మానినియు । నాలుగుచేతుల శంఖచక్రముల్
విల్లును నమ్ములుం గలిగి । పీఁపుమీఁద కౌస్తుభంబు పెం
పుల్లసిలంగఁ గన్నుఁగవ । నొప్పు వెలుంగఁగ నర్కుఁ డజ్జఁబడున్
జల్లనిచూపులం గొదలు । సారసనాభుఁడు వచ్చె నామెకున్.

వ. అంత నామెయు భయభక్తియుక్తాంతరంగయై యిట్లని ప్రార్థించె.

చ. తెలియక తప్పుచేసితిని । దేవ నా పలు నాకుమారునిన్
వెలయఁగఁ బ్రోవవచ్చితివి । వీఁడు ఘనుండు మాకొలం బిలన్
వెలుఁగఁగఁ జేసి భక్తుఁడయి । నిన్ను భజించిన కారణంబునన్
గలిగె మహాప్రభావమును । గల్గఁ జేయును భుక్తిముక్తులన్.

వ. అనినం బ్రసన్నుండై యా దేవుఁ డనుగ్రహించి పరమపురుషుం డంతర్ధా
నంబు నొందె నంత నమ్మియును మున్నయుని మానసంబునం గొడు
కుప్రభావంబునకు నబ్బురం బడుచు వాని నతిభక్తి నాదరించె
నంతంబునను.

మ. తలిదండ్రుల్ తన కీర్తియుం బనులపోఁ । దంబోనిచందంబునన్
గెలుగం జేయుచు నెప్పుడున్ హరిని వేడ్కం గొల్చుచుం దారకం
బెలమిం జేసి పఠించుచున్ జగమునం । దెంతే ప్రభావంబునన్
బలుకం జెల్లుచు శిష్యకోటిఁ గలదై । భాసిల్లె భక్తస్పృహన్.

వ. ఇట్లు మహాత్ముండైన కబీరుం డొక్కనాఁడు భద్రాద్రికిం జని శ్రీ
రామదర్శనంబు గావించి సేవించి మొక్కుచో నాహారింప ట్టుం

జేసికొని మసలుచున్నంత దాని నొక్కకుర్కురంబు నోటంగఱచు
కొని పఱవం జొచ్చె నంతలో నతండు వచ్చి చూచి.

ఉ. ఆజ్యము లేనిపిష్ట మగు నయ్యయొ! యిట్టి విశిష్టమౌ రుచుల్
పూజ్యము లోనఁ గుట్టి నొద ప్రియ మగ్గము గాదు రోగ మౌ
నిజ్యకునుఁ బ్రతిస్మృతులఁ దెల్లజనంబుల కీశ్వరుండవై
పూజ్యుఁడ వైన దేవ యిదె పోసెద నాజ్యమొకింత నిల్వవే.

వ. అనుచుం దన వెంట నాజ్యపాత్రంబుఁ గొని వచ్చు కబీరుని సమ
క్షంబునం బ్రత్యక్షంబై సాక్షాల్లక్ష్మీవల్లభుఁడైన రాఘవేశ్వరుండు
నిజచరణకమలంబులం బడి లేవకున్నవాని లేవనెత్తి నెత్తిపైఁ
గరంబు వెట్టి నిమురుచు నిట్లనియె.

తే. కుక్కయందును నక్కయందును గోతియందు
జాతియందును నరునందుఁ బ్రీతి చేసి
నా స్వరూపము భావించి నుస్వభావ
మునఁ జరించెదు చూడఁగ ఘనుఁడ వరయ.

ఉ. నీవు మహామునీంద్రుఁడవు నీచరణంబులఁ బట్టినట్టి దో
షావిలవిగ్రహాంతరువు నట్టియు నాకును గాన నీకు నా
భావమునందుఁ గోర్కి ప్రియ భక్తజనుండవు నాకు సర్వలో
దేవత లైనఁ బ్రాంతమున దినపు దివ్యపదంబు నిచ్చెదన్.

వ. అని యదృశ్యుండయ్యెఁ గబీరుఁడు నానందించుచు శిష్యసందోహ
సహితుండై దివ్యస్థలంబులు సేవింపఁ జనియె నట్టి కాలంబున.

—♦ కబీరు రామదాసునకుఁ దారకముపదేశించుట. ♦—

క. కల దాంధ్రదేశమందుఁ
బలువైభవ మొసఁగఁ గొండపల్లి యనుగ్రామం
బలరు నటఁ రామభక్తుఁడు
సలలితమతి గోపమంత్రి సన్నుతుఁ డగుచున్.

మ. అలకం చెల్లి కులాబ్ధిచంద్రునిఁ జేగుగో । సాభిఖ్యుఁ డాత్రేయుగో
త్రిలసద్భూసురముఖ్యుఁ డాతఁడు జగ । ద్వన్ద్యప్రభావంబునో
నలరెన్ లింగనమంత్రిచంద్రునకుఁ గా । మాంబామహాసాధ్వికిన్
బాలుఁడుం గూర్చి సుపుత్రుఁడై బుధులు స । మ్మోదంబునం బొందఁగన్.

వ. అతండు పంచాబ్దంబుల బాలుండై యుండ నొక్కనాఁ డొకదేనియుం బోవ్రుకబీరు దాసుఁ డాబాలునకు వచ్చి రామమంత్రోపదేశంబుచేసి పోయె దానం జేసి యతండు.

ఆ. ఓనమాలు నేర్చు । నానాఁడె రాముఁడు
సీత యనుచు గీయు । సీత యుర్వి
వ్రాల కెల్ల మాటలు । రా యును మాయును
గురుతు వట్టి నల్ల । గోపనమంత్రి.

ఉ. రామ యటంచు నాఁడు మఱి । రామ యటంచును బాడు నేర్చినన్
రామ యటంచు నేర్చు రఘు । రామ యటంచు నసఁగె భుజించినన్
రామ యటంచు నొత్తుఁ ఱుచు । రామ యటంచు వచించు వందఱన్
రాముఁడె సర్వరక్షకుఁడు । రాముఁడె సర్వము నంచు నెంచుచున్

తే. బాలరామాయణము నేర్చు । బాలుఁ డను
రామచరితంబు సర్వమా । కామమాంబ
సుతుఁడు హృదయస్థముగఁ జేసి । సౌఖ్య మొలు
సంతసించును భక్తుఁడై । సంతతంబు.

క. రామాయణపారాయణ
మామహితాత్ముండు సేయు । నవసరమందున్
శ్రీమీఱ రామనామము
వేమఱుఁ బ్రీతి పద్యమందు । వినువారికి నుడువున్.

వ. ఇట్లు రామభక్తుండై రామదాసుం డని పేరొంది విద్వాంసుం డైన గోపన్న కాలాంతరంబున గోలకొండకుం జని తానీషాయను మ్లే

చ్ఛపరిభుననుగ్రహంబు వడసి భద్రాచలాంతర్మండలంబునకుఁ ద
హసీలుదారుండై రామసేవాపరాయణుం డయ్యె ననిన శౌనకా
దు లాతానీషా యెవ్వాఁడు వానివృత్తాంతంబు వినవలయుం జెప్పు
మని సూతు నడుగుటయును.

ఆశ్వాసాంతము.

ఉ. వారిధిభృత్ప్రియ ... ♦ నాదుపదాంబుజసక్తచిత్తుఁడై
కేలుఁ బవల్ ప్రియంబెసఁగ ♦ ప్రీతిగ నాయెడ హా సేవ సేయు మా
గాలము సుప్రసిద్ధముగ ♦ గా వెలయించుచు పాతసంబునన్.
గా్రితజను ... ♦ సత్యము నిల్చును రామభూపతీ.

గద్యము.

ఇది శ్రీమద్ఘనానందోభయకవిమిత్ర, వేంకటయజ్వా
న పుత్ర, సమారాధిత విబుధరాజ, శ్రీపాద
కృష్ణమూర్తి కవిరాజప్రణీతంబైన శ్రీ
భద్రాచల రామచరిత్రంబు నందుఁ
బంచమాశ్వాసము.

(శ్రీ)



శ్రీ

భద్రాచలరామచరిత్రము.

షష్ఠాశ్వాసము.

క. శ్రీయును పంతెము హేమము
ప్రాయము శుభలక్షణంబు । పరఁగిన్ స్వప్నా
రాయఁ డను పేర నగుకవి
గేయుని దయ నోము భద్ర । గిరిస్థిరరామా.

వ. అవధరింపు ముక్కంటిసంగతి శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె నట్లు రామదాసున కుద్యోగం బొసంగిన తానీషా యక్కన్నమాదనలను వారియుంటం బెంపఁ బడియెఁ దద్వృత్తాంతంబు చెప్పెద వినుం డని వెండియు.

అక్కన్నమాదన్నలవృత్తాంతము.

తే. ఆభరద్వాజగోత్రజు । లనఁగఁ బొంద
లలరుకరణకర్మనియోగు । లనఁగఁ గలిసి
యవనిఁ బింగళియనుగ్రామ । మందుఁ బొలుతు
రంటఁ బింగళివా రన । నొప్పుచుండ్రి.

తే. వానిలో భానుజీపంత । వార్యశౌర్య
ధుర్యుఁ డర్థాదికల్పకుం । డార్యనుతుఁడు
సకలసత్కవీశ్వరలోక । సన్నుతుండు
వెలసి పేరుఁ బ్రతిష్ఠయుఁ । జెలఁగ మెలఁగె.

చ. అతఁ డలకాకతీయవిభుఁ । డైన ఘనుఁ డైనప్రతాపరుద్రభూ
పతివరరాజధాని యయి । భాసిలుచుండెడునోరుఁగల్లునన్

స్థితిఁ గాని తత్పురంబున వి । శేషమహాత్త్వమునన్ వెలుంగుచున్
మిత నుడి లేనికోనెలల । మించినశంకరుఁ గొల్చు నిచ్చలున్.

తే. అల్లభానుకీర్తులు లా । హానుహుకొండ
పురమునం దిల్ల కాపుర । మొనరఁ జేసి
సొంతుల కోశ లక్ష్మ నెలగ । యుర్వి నున్న
నన్వ్యవహారముల జాగ । సన్నుఁ డయ్యె.

క. ఆధనపతి నిక్కమన యుత
మాదన యాన నిర్వ్యాకు । మాతులు త్రిజగ
న్నోదయగన్నాయలు సం
పాదితసువిశాలరాజ్య । భారులు జగతిన్.

ఆ. వారి తెలివి తేట । వారి దాతృత్వంబు
వారి ప్రాభవస్థ కీర్తి । వారి ధనము
వారి గుణము లేదు । వర్ణింపఁగా లేరు
వసుధ వారి కెన్న । వారె సాటి.

చ. ఇరువురు గొక్కఁడే యనఁగ । నెప్పుడు వారలు కూడిమాడి తా
మిరువుర నుంట తక్కువగ । నేగి పొలంబున నుంట హెచ్చుగా
జరుపుచుఁ గాల మిట్లు వలన । సాయము సేయుచుఁ బాడిపంటలన్
బరఁగుచు నుండు సౌఖ్యముగ । బాముగు లెల్లరు సంతసింపగన్.

తే. తెనగవేమ నేకనీవ । మును దలిర్చి
కాపురము సేయుచున్నయా । ఘనులయింటఁ
బెద్ద బాలుడౌ దాసియన్ । భృత్యవరుఁడు
మేటితనయుండు నాఁ । జిన్ననాఁటి నుండి.

—♦ తానీషావృత్తాంతకథనము. ♦—

క. తురకకులంబునఁ బుట్టిన
చిరుతయు వరమూర్తివాఁడు । చిన్నతనమునం

బరసౌఖ్యము నొందగమా
తరపిత లేగుటను జాలిఁ దబ్బిబ్బు పడెన్.

తే. పెంప బందుగు లెవ్వరుఁ బృథ్వి లేమి
నెఱిఁగి యక్కనమాదన చేరి తెచ్చి
వానిఁ దమయింట నిడికొని పూని పెంపఁ
బెరిగి పెద్దవాఁడై కడుఁ బేర్మిఁ దనరె.

తే. అతఁడు గృహకృత్యముల నెల్ల నరసి క్షేత్ర
కృత్యముల నెల్లఁ దీర్చుచు నిత్య మింట
నింటివారలు సుఖమున్నై నెనకి మెసఁగి
రంతఁ గొంత కాలము చన్న యంతమీఁద.

క. ఒకనాఁడు పసుల మేపఁగ
నొక కానకు నేగి యందు నొక మాఁకుకడన్
సుక మనకి నిదురవోయెను
మొక మొక శిలమీఁదఁ జేర్చి పొగ్గును వార్చెన్.

వ. అంత నచ్చటితరుచ్ఛాయ యంతయుం బోయి మోడి వచ్చుటయు నతండు నై మఱచి నిదురించుచుంటయు నెఱింగి యొక్క మహా సర్పంబువచ్చి తరణికిరణంబుల కడ్డుగాఁ దనమహాఫణమ్ము విప్పి వాని మేని కాతపంబు దాకనికి నీడం గలిగించె నంతలోన.

ఉ. అక్కనమాదనాహ్వయులు నాత్మజుఁ డట్లగు మెచ్చ బాలునిన్
మెక్కఁగ రానివాని విని మిక్కిలియున్ వెనఁ డాన నేఁడు తా
నెక్కడి కేగినాఁడో దిన మెూసఁగ వచ్చెను నంచు చేచి యా
రెక్క డ నక్కడన్ వెదుక నేగిరి వే గిరిగహ్వరంబులన్.

తే. అంత నొక కాననంబున నయ్యె నెంపఁ
బండి నిదురించు చుండఁగఁ జూ మొకఁడు

వచ్చి మేనికి నడ రాఁ । బడఁగ పట్టు
చుండఁ గాంచిరి తాని నా । దంపె వారు.

వ. గాంచి పరమాశ్చర్యమగ్నాత్ముల్లై సమీపించునంతలో నప్పా మంతర్ధానంబు నొందె నంత వారును.

ఉ. ఏఁడు మహానుభావుఁడితఁ । డేపునకిఁ బుట్టినవాఁడు పిమ్మటన్
వేఁడగు నెల్లభూమికి నె । ట్టంగ యహీంద్రుఁ డనాతపంబుగాఁ
పోఁడిమి నొక్క ఫణా పిడియెఁ । బొందిన నిట్టుగ నిట్టివానికిన్
గూఁడెనా నాఁడె నిన్నమునఁ । గూర్చుచు నుంటిమి చెప్ప నేటికిన్.

క. భగవదనుగ్రహ మది పొం
దగుసంతతటవలకు నెట్టి । యధికుం డైనన్
వెగడొందఁగఁ చూపెఁగాఁ దగుఁ
దగునే వగవఁగ । పిని దైవంబునకున్.

క. అని వగచుచు నాతని తె
మ్మ్ చేతన్ మేనుఁ జమరి । యల్మిలిఁ బిలువన్
ఘనసందేహసగుఁ డగువాఁ
డనయము సుహ్వానుచు లేచె । సంగము వడకన్.

వ. ఇట్లు తెప్పిరిపా యమగానుగుణతరంగ కన్నులు విచ్చి యెదుట నున్నతన తల్లిదండ్రుల గాంచి భయభక్తియుక్తుండై లేచియున్నంత గని వారిట్లనిరి.

ఉ. ఏమిర నాయనా! కుఱ్ఱవు । నీ నెలు సేరకి నేఁడు తాలలో
నీనిడిపించి యియ్యెడి విలిపి । మ్మెట్ల మానవాను నట్ల తెలుసన్
నవనెరు గానఁ జెల్లనిఁ । నేఁడియు లేపిన లేవనల్లగా
నీమరిపోతు నాఁబడితి । సూర్యుఁడు గుంకెగఁ జొప్పుఁ జూచితే.

వ. అనిన నతఁడు సడలిడలాడుచు లేచి గృహాంబునకుం జని భోజనం
బొనరించి పొలం బరయఁ జనియె నంతఁ గొంతకాల బరిగినంత

నొకసమయంబున నయ్యక్కసమాదన లాతానీపానుం జూచి యిట్లనిరి.

శా. ఓరీ! బిడ్డడ నీవు మాగృహమునం । దున్నావు చిన్నప్పు మీ
వారల్ సెల్లుట నాఁటినుండియును నీ । వాక్యంబు మఱి నీకు నె
వ్వారుం జెప్పఁగ లేదొకో యిపుడు మీ । వారన్న మేమే సుమీ
వే తెవ్వారును లేరు మా కరయ నీ । వే యెల్లచుట్టంబులుఁ.

క. నీ వధికుఁ డైతి వేసియు
నేవరుసన్ మమ్ముఁ జూతు । వే మిత్తువు మా
కేవాసి నుంతు వంతయు
వే వెఱువక తెలుపు మిపుడ । వేడుక పుత్రా.

తే. అనిన నాతఁడు న న్నిట్టు । లనఁగ దగునె
నక్క యెక్కడ సురలోక । మెక్క డయ్య
కూలివానికి నా కట్టి । గొడవ యేల
కాదు పోదన్న నంతఁడు । మీద నుండి.

వ. అనినవార లట్లున నట్లు వ్రాసి యిమ్మని వానివలన నొక్కతాళప త్రంబు వ్రాయించుకొని రంతఁ గొన్నినాళ్ళ కతండు వారివలన ననుజ్ఞ వడసి దేశాటనంబు సేయుచుం బోయి పోయి హైదరాబాదు పురంబుఁ జేరి యొట్టులెట్టులో సైవానుగ్రహంబునఁ బట్టభద్రుండ య్యె ననంతరంబ.

మ. మహా ఐశ్వర్యమునందియు దెగని ప్రే । మఁ హైదరాబాదులో
న హెం జూరి తనరారి భూపప్రజదయఁ । బాలించుచుఁ భూమిభృ
త్సహితుండై కిడు వేస వేయ కెలమిఁ । దానీష యున్నాఁ డటం
చుఁ హితుల్ సెప్పఁగ నల్లపింగి కులే । శుల్ సంతసం బందుచుఁ.

ఉ. అన్నయుఁ దమ్ముఁడుం బయన । మై తమకొప్పినసంబళంబుతోఁ
గొన్ని పగ ళ్ళగిఁ నడిచి । కోరిక లీరికె లెత్తి నప్పురిం

గిన్నులపండువన్నె కసి । కన్నులఁ గ్రాల్చియట్లు చుల్కగా
సన్నుతి నాథునిం గనఁగ । సభ్యుల నూంజిగి వార లప్పుడిర్.

వ. ఇట్లు కొంతకాలంబు [illegible] తానీషా తనకు సేర్వలయుం గజా
గోహారంబు నిల్వ యుగచె ల్లింపఁ జేయు చుండ వా రారాజమార్గం
బున [illegible] స్పృహ [illegible] నొక్కవంశాగ్రంబున
నుఁ [illegible] బట్టి [illegible] కత్తి [illegible] దిగలించి య
[illegible] బునఁ [illegible] దాన [illegible] దరియఁబట్టి రదిగాం
చి [illegible] చేసియు [illegible] కోపించె వానిచందం
బు [illegible] కారాగారంబునం బడ వే
యుం [illegible] చాసుల [illegible] యను [illegible] జనియె వారిం బట్టు
కొని చాసులు కారాగారంబునం బెట్టించిత వారును.

మ. వినుఁ దేభూపతి [illegible] యును మీ । వే నేను మీవాఁడ నం
చన చేవాలయము [illegible] గదా । యప్రాతఁ దప్పతిముం
గనుపింపఁ [illegible] । [illegible] రాగృహాపాత్రి [illegible]
[illegible] । [illegible] మీమంగురిర్.

వ. అని కి[illegible] దూరుని [illegible] దానిషాయు నా
రాతి [illegible] వారి [illegible] సాష్టాంగదండప్రణామం
బాచరించి నా [illegible] తనవృత్తాంతం బంత
యు నెఱింగించి నాయారాజ్యం బంతయును మీద నేనుఁ మీ
వాఁడను [illegible] నాశ్చర్యమగ్నాంతరంగులై వారు
వాని కిట్లనిరి.

శా. అన్నా! [illegible] దెలియ కే । మత్యంతమూఢాత్ములై
నిన్నుం దూఱుచు [illegible] దా । నిషా! భవత్సత్యవా
[illegible] । హాహా [illegible] ని
ష్ఠన్నం గావలె నిన్ను [illegible] । నేమంచు మీ చందముఁన్.

క. గురురాజ్యభరముఁ దాల్చఁగఁ
 బరమేష్ఠి సృజించె నిన్నుఁ [illegible]
 ధరయేలు [illegible]
 పొరిఁ గార్యము [illegible]

వ. అని పలికి తాపసు [illegible] పద
 మందు నక్కన [illegible]
 బులును దాను [illegible].

సీ. ఆరయువా [illegible]
 యు [illegible] సుల [illegible]
 బ్రికటించువారు లే [illegible]
 [illegible] ముల [illegible]
 బైఁ బరామరిక [illegible] పృథివిఁ బాప్పద [illegible],
 దేవళంబుల కెల్లఁ [illegible]
 బని లేమిఁ బనికి మా [illegible],
 ముల కన్నగిపుల [illegible]

తే. వర్ష ధారలమిషమున [illegible]
 ధర్మశాలల కెల్లఁ జి [illegible] త్రింబుగా న
 లంకరించుకొనం గ [illegible] లిఁ దమిన్పు
 నక్కనయు మాదనయు రాజ్య [illegible].

క. మనుధర్మశాస్త్రమార్గము
 నను నేరము చేసినట్టి నరులకు నెల్లం
 దనవాఁడు పొరుగువాఁ డన
 కనయము శిక్షించుచుండు [illegible] నయమునన్.

తే. వింటిరే కద మునులార వీరవర్య
 డతఁడె కంచెర్లగోపనా [illegible]

యిచ్చెఁ దహశీలుదార్పద । మెసక మెసఁగ
నతనిచారిత్రశేషము । నగునువినఁగ.

—। రామదాసు చరిత్రసంగ్రహము. ।—

మ. తహసీల్ దా రగురామదాసు మిగులన్ । ధైర్యంబునన్ దత్పద
స్వగ్రహణీయం బగుకార్యభార మొదపైఁ । జేకొంచు భద్రాద్రికిన్
సహసేనాజనసంచయుం డగుచు నీ । చ్చన్ వచ్చి సోద్యోగమా
దహశా నాఁగ నెసంగెఁ గొన్నిసను ల । త్యంతప్రభావంబునన్.

తే. వేద గిరి బాణ భూ సంఖ్య । నెలయ శకము
నందనాబ్దమునం జైత్ర । మందు మొదటి
నవమి నాదివారమున నా । సయవిదుండు
భద్రగిరిలోఁ బదస్థుఁడై । ప్రతిభఁ దనరె

ఆ. అతఁడు భద్రగిరికి । నరుగుదెంచినదాది
సతతరామసేవ । సలుపుచుండి
నిజపదంబునందు । నిలుకడ సేయక
దేహయాత్రఁ దీర్చు । దినము దినము.

మ. ప్రతివర్షంబును వచ్చుప న్నతఁడు స । ర్కార్యాకింగట్ట కే
గటి మెట్లయ్యెడు నో యటంచు మది నల్కొంతేని నల్కొంద కా
వితతార్థంబున గుళ్లు గోపురములున్ । విఖ్యాతవప్రంబులున్
స్తుతియింపం దగుమంటపంబు లట నె । న్నో కట్టె దిట్టండయై.

క. సీతారాముల కెంతయుఁ
బ్రీతిమెయిన్ భూషణములు । నెలగలమణులున్
నూతనచీనాంబరములు
నాతఁడు గొని యిచ్చె రాజు । నర్థమువలనన్.

తే. కప్ప మీరీతి వేనవే । ల్కుప్పలుగను
వెచ్చపెట్టుచు గోపన్న । మెచ్చి భద్రి

శైలమున రామభక్తుండై । గొల్లుమందై
వాని నరయంగ సర్కారు । భటులువచ్చి.

మ. ఇదె తాకీదు నిన్నుఁ గొనిపించుకొని రా నీకాజ్ఞ యయ్యెన్ క్షణం
బది యొక్కండిట నుండరాదు నడి లెమ్మా గోలకొండం గనం
బడ లేలె మ్మని వానిహస్తయుగమున్ । పాదద్వయిన్ సంకెలల్
బాదలం గూడఁగఁ జేసి త్రోసుకొని పోవంగోఁ దోచె గొల్కొండయున్.

ఆ. భటులు రామదాసు । భద్రించి కొనిపోయి
రాజభవనమందు । రాజసభకుఁ
జక్కనను నెఱుంగ । నాఁడి రాతానును
గొలువు దీర పిలిచి । గోపమంది.

మ. అభియోగంబది యంతయుం దెలిసి న్యాయప్రక్రియన్ దానినిన్
సభలో వాదముఖంబునన్ నిలిపి నా । స్త్రంబున్ విచారించి త
ద్విభవంబెల్ల నడంగ దోషి యనుచున్ । దీర్పిచ్చి శిక్షించె స
త్ప్రభు వామాదన ద్వాదశాబ్దములు కా । రాగారమున్ బొందఁగన్.

వ. అనంతరంబ యమకింకరులంబోని కింకరులు రామదాసుని బట్టి చెఱసాలం బెట్టి రట్లు కారాగారంబునం బడి పారంబు గానని శోకమున ఘోరవ్యథలం గుందుచు రామదాసుండు తనమనంబున.

ఉ. రామ! గుణాభిరామ! రఘు । రామ! ద్విజావనకామ! సువిత్రో
ద్దామ! రమాలలామ! వసు । ధావరవంశకులాభిరామ! బందెలో
నీమెయి నుంటి రావల కొ । కింతయు దాశని లేదు భక్తుడన్
నామొఱ లాలకించి కవ । కావుమి నను బ్రోవ రాఁ గదే.

వ. అని యనేకవిధంబుల దీనాలాపంబు లాడుచుం బొగిలియున్న సమయంబున శ్రీరామచంద్రుండు వానికి స్వప్నసాక్షాత్కారం బొసంగి సీతకు బాధనిముక్తుండనౌదువని చెప్పి యదృశ్యుండై లక్ష్మణసమేతుండై.

మ. సురియం గట్టినకాసెదట్టి మొలపైఁ । జుట్టెన్ని యో చుట్టి భా
సురలీలన్ గవచంబు గాస్కొకము తా । శోభిల్ల భల్లంబులుం
గరమున్ మెల్లసిలంగ మల్లు లగుచున్ । గన్పట్టి తానీషకున్
బరమామ్నాయము లైనపల్కులను సం । భాషించి భూషించుచున్.

ఆ. రామదాసుబట్ల । మే మూతఁ డిపు డైన
పైక మెల్ల రేఁపు । పదియు లక్ష
లిపుడు తెచ్చినార । మిదె కొని వానిని
బంధముక్తుఁ జేయఁ । బాడి నీకు.

వ. అని ధనం బంతయు నాతనికి వాని కిచ్చి రశీదు పుచ్చుకొని దానిం గారాగారమున రామదాసునికడం బాఱవైచి చని రంతఁ దానీషాయును.

ఉ. రాతిరి రెండుజాములగుచు । వ్రాలినచంద్రుఁడు గల్గి చీఁకటిన్
బీతున కారిరం బగుచుఁ । బిమ్మట కా నిపు డొల్ల వచ్చియున్
జేతుల విరాట్ పాలకుఁడు । చేతులలోఁ బడ కిట్టిచోటికిన్
భూతి మొసంగి వచ్చి రొకొ । పూరుషమాత్రులె వీరు చూడఁగన్.

ఉ. గోపన రామదాసనుచుఁ । గొందఱు చెప్పఁగ వింటి వానికిం
దాపము దీర్ప భక్తవర । దర్శ్యము సూపఁగ నిల్లు జిల్లులై
శోభిలు రామలక్ష్మణులు । సొమ్ముఁ గొడ నాపయిఁ గొంత ప్రేముడిన్
జూపఁగ వచ్చి పైకమిడి । చూపక పోయి రికేమి సేయుదున్.

ఆ. దైవతంబు నాకు । దర్శనం బిచ్చెను
మొక్కి పూజ సేయ । మోసపోయి నను
మునులు సూచి చేసి । మునులఁ జూచితి ధన్యు
తముఁడ నగుదు నింతె । సదయుఁడు గలిగె.

వ. అని చింతించుచు నప్పుడు రామదాసుం దెప్పించి నమస్కరించి యిట్లనియె.

ఉ. ధన్యుఁడ వీవు నీపయిని । దాశరథుల్ కృప చేసి నీధనా
బన్యులు వోలెఁ దెచ్చి యిడి । రాముని ముక్తుఁడ వైతి నేఁడు నీ
మాన్యతయుక్ గ్రహించుటకు । నూలినసేవను బొందెఁ బెట్టితిక్
వన్యమృగంబ నైతి నెపె । నాపగుణిష్ఠ క్షమియింపఁ జూపుమా.

వ. అని వినయపూర్వకంబుగా వేఁడుకొని భద్రాద్రిరామునకు ధూప
దీపనైవేద్యాదులకుం గొన్ని గ్రామంబు లొసంగి పుచ్చి రామదా
సుఁడును బంధవిముక్తుండై [illegible] సంతోషసాగరము సగౌరవంబు
గాఁ దానీషా నభినందించి ప్రత్యేకముగ యక్కన్నమాదనల కభివంద
నంబు సేసి తదనుమతంబునఁ గదలి కతిపయప్రయాణంబుల
భద్రాచలంబునకుం జని శ్రీరాముని సేవించుచు నాయుశ్శేషంబు
వచ్చి ముక్తుండై పరంధామంబు నొందె. నవ్వలఁ గాంచీపురంబు
నుండి వరదరామదాసను భక్తుండు వచ్చి తనసర్వంబు రామున
కర్పించి ముక్తిం గాంచె. నంతట మానుసింహదాసుండును
భద్రాచలంబున నివసించి పదరూపప్రబంధంబున రామభజనంబు
గావించి పరమపదంబు నొందెఁ బదంపడి.

— ♦ రమణబ్రహ్మచారిచరిత్రము ♦ —

తే. భక్తవరులందు మేటియై । పరఁగునట్టి
ఘంటవేంకటరమణయ । నప్పసుతుండు
తనకుఁ బదియేండ్లు వచ్చిన । తరుణమందుఁ
దండ్రిం గూడి వచ్చె భద్రాద్రి । ధామమునకు.

వ. వచ్చి తండ్రియుం దాను నప్పురంబున భిక్షాటనంబు సేయుచుం
దైర్థికుల కహరహంబును భోజనం బొసంగుచుండ నంతఁ దండ్రిపర
లోకగతుం డగుటయు రమణబ్రహ్మచారి యను నొకనన్నసత్రంబు
నెలకొలిపి,

క. సత్రము సాగించుచు నా
ధాత్రీస్థలి వచ్చి పోవు ♦ యాత్రికులకు నే
మాత్రము లోపము గాకుండఁగ
రాత్రియుఁ బగలును బ్రీతి ♦ రమయుగఁ బోచెన్.

మ. సుగుణుం డా భక్తుఁ డింక రాజసుతనయుండై ♦ సుధాత్ముం డాకొండయున్
బ్రోకేటీ యా బహిరంగ సంగాముఖులన్ ♦ వర్తింప లే దంచు వా
రికిఁ జెప్పినబ్రహ్మచారి యనుచున్ ♦ నేకెత్తి వృత్తింబునన్
సకలత్రాణము చెప్పు నాతఁ డెసఁగన్ ♦ దా సూర్యకేతస్ఫురద్దై.

ఆ. నొడలు గుర్తించి నెంము ♦ మేదినిపై వంగ
బహుగుణాంభోజదళముల ♦ బహులు నమియు
నిరతంబు సత్రమునను ♦ సతము నిచ్చలు మోసి
నాటు చేసి పెట్టు ♦ బ్రాహ్మణులకు.

ఉ. శాకము పాకము బజసుఁ ♦ జాలనియ ట్లగపింప నాతఁ డా
శాకము శాకము బజకుఁ ♦ జాలెపుఁ బొమ్మని కప్పి వస్త్రముల్
శ్రీకరు దలంచి యాటఁ ♦ జేయుచు నారతి వర్ధనం గొనన్
నాలుకు నపు ము బగుచు ♦ నచ్చెను నప్పుడు శాకపాకముల్.

తే. బువ్వ తిని పొమ్ము మాయయ్య ♦ పొర్గు వామొ
దినక చనకమ్మ మాయమ్మ ♦ తిరిగ నెండ
యనుచుఁ బ్రేమకులను బిల్చి ♦ యనుదినంబు
నాటకము చేసి పెట్టునా ♦ బ్రహ్మచారి.

క. రంగా రంగా యనుచున్
సంగీతము పాడ నతఁడు ♦ సతతము హరినిన్
రంగారఁ బిలిచి కొలుచున్
బాంగారముపంటిన ను ♦ భావమునందున్.

మ. తనసత్రంబున రామునాదరము సం । ధానించి పీఠంబునం
దనరన్ సీతయు రామలక్ష్మణులు మే । ధావత్సౌమిత్రియున్
వినతాసూతియు నంజనసుతుం డమరా । ప్తశ్రేష్ఠుల్ విష్వక్సేనుఁడున్
దిననాథుండును నీశ్వరుం [illegible] । [illegible] సేవించిరే.

తే. రంగ యని పిల్వఁ [illegible] । [illegible]
వచ్చి పీఠము [illegible] । [illegible]
దనకుఁ గా నిడి [illegible] । [illegible]
యాఖ్యశోభితమీఁదఁ [illegible] । [illegible].

చ. అది గని యెల్లవారు పర । మాద్భుతముం దలంచి మానిగా
మదిఁ దలపోసె యాగమున । మున్ప్రియ గౌరవమారఁ జూచుచుం
బదిలును [illegible] వేద విదు । భక్తు భజించుచు [illegible]రెప్పవున్
సదమలచిత్తుఁ డాతఁ డని । శంబుఁ బరోపకృతిం బ్రవర్తిలున్.

వ. ఆరమణయార్యుం డొక్క శ్రీరామజన్మదినంబున.

ఆ. తండులంబు లింట । నుండవు పొ[illegible]ను
వ్రేలఁ జొచ్చె భుక్తి । వేళయయ్యె
నన్నకాంతుఁ జేసి । యభ్యాగతులు వచ్చి
రెట్లు వీరి కన్న । మిడఁగ నగునొ.

వ. అని చింతించునంతరంగంబున రామచంద్రు నిడికొని ప్రార్థించె నంత.

సీ. తిగరేఖ తేర్పడఁ । దిరునామములు వెట్టి,
ధౌతవస్త్రంబులు । దనరఁ గట్టి
తులసిపేరులు మెడఁ । దులకరింపఁగ దాల్చి,
నెమ్మేన గంధంబు । నెఱిఁ దగిల్చి
వెడ నుత్తరీయముల్ । నడుములకుం జుట్టి,
పూలదండలు సిగ । వ్రేలఁ గట్టి

కుడిచేత జపమాలఁ । గొనబొప్పఁగాఁ బూని,
యెడమచేఁ బల్లెము । లెసఁగ నొంది

తే. కక్షభాగములం బుస్త । కముల నూని
వలుపు నెఱుపును గలమేను । లలరుచుండఁ
బొడుగు గలవైశ్యు లిరువురు । వడిగ వడిగ
వచ్చి రాభూసురోత్తము । వసతికడకు.

తే. వచ్చి బ్రహ్మాఖ్యుఁ డగువాని । పజ్జ కరిగి
దేవ ! మీ దేవునకుఁ గానుకఁ । దెచ్చినార
మందు కొను మని పల్లెము । లారుఁ గలుగు
రెండు నూటపదార్లను । బ్రీతి నిచ్చి.

వ. ఇవి మీరు విప్రసమారాధనంబున వినియోగింపుఁ డని విన్నవించుటయు వానిం గైకొని మీ రెవ్వ రేదేశంబునుండి వచ్చియున్నవారు మా రామునింట నేఁడు సాపడి పొం డనిన వారును.

క. మా పడఁతులు మేమును గం
గాపరిసరభూమి నిప్పు । గలశాలలలోఁ
గాపుర ముంటిమి సాదము
సాపడ నిట కవల రాగ । స్వాంతము మాకున్.

వ. ఇప్పటికిఁ బోయివత్తు మని వానియనుమతిం గొని యొందేనిం జనిరంత సంతర్పణకుఁ జాలినంతధనంబు చేకూరుటంజేసి వేంకటరమణాఖ్యుం డది రామచంద్రుండ తెచ్చియిచ్చె నని సంతసించుచు నింతలో సంభారసంగ్రహణంబు చేసి పచనంబు సేయువారిం గానక పరితపించుచున్న సమయంబున.

సీ. గౌతమీస్నానంబు । గావించుటం దడి,
సినపిల్లజాట్లను । జివరఁ గట్టి

మూఁడు రేకలు దేర ॥ మోమున గళమున,
బాహుమూదరాదుల ॥ భస్మ మలఁది
నీర్కావిరంగున ॥ నెఱిలేని తడి పొడి,
యంగవస్త్రంబుల ॥ నదిమి కట్టి
చివర లారిన చిన్న ॥ చేలముల్ పైఁ గప్పి,
పిడుపలు భుజములం ॥ దడరఁ బూని

తే. హస్తముల నుదపాత్రము ॥ లతిశయిల్లు
యాజుషోపనిషత్తుల ॥ నధికభక్తిఁ
జదువుకొనుచును భోజన ॥ సత్ర మెందుఁ
గల దనుచు వచ్చి రిర్వు రా ॥ ఘనునికడకు.

మత్తకోకిలము. వచ్చి పాకము సేయువారలు ॥ వచ్చుజాడ లభింపమిన్
నొచ్చి చింతిలువానిఁ గన్గొని ॥ నోటి మాటలు మూటలై
హెచ్చ నిట్లని రేము వండెద ॥ మెవ్వ రేనియు లేనిచో
నిచ్చ విప్రుల మేము గామొకొ ॥ యింత యేటికిఁ జింతిలన్.

వ. అనిన రమణాఖ్యుం డట్లయిన మీపుణ్యాం బగణ్యాం బనిన వారును భాండంబులం గొని గౌతమీజలంబు దెచ్చి కొన్ని నిమిషంబులలో, జతుర్విధాన్నంబులు షడ్రసోపేతమ్ములుగా నొనరించుటయుం దైథికు లెల్లరును వచ్చి భుజించి చనినంతఁ బాచకు లేము గంగ కుం బోయి వచ్చి భుజింతు మని చెప్పి యవలఁ బోయినట్ల పోయి యంతర్ధానంబు నొందిరి రమణాఖ్యుండు నవేళకు రాకున్న వారి నెల్లచో వెదకి వెదకి విసిగి వేసారి యెందునుం బొడఁగానక మున్ను ధనం బిచ్చినవైశ్యులును వెనుక వంటకంబు చేసినవిప్రులును రామలక్ష్మణు లనినిశ్చయించి నిశ్చలభక్తియుక్తాంతరంగుండై.

ఉ. అన్య మెఱుంగ కెల్లపుడు ॥ నాత్మ భజించుచునున్న నన్ను సా
మాన్య ననుగ్రహించి యిటు ॥ మానవరూపముతోడఁ బొల్చి సా

జన్యముఁ జూపి పోయితివి । సారసలోచన నేను ధన్యుఁడన్
ధన్యము నాకులంబు జన । నంబును సార్థకమయ్యె నేఁటికిన్.

చ. ఎఱుఁగుదు సప్తరూపమున । నెప్పుడు దర్శనమిచ్చుచుంట నే
నెఱుఁగుదు స్వప్నరూపమున । నింతకుమున్ ధన మిచ్చి పోక లో
నెఱుఁగుదు బ్రాహ్మరూపమున । నిప్పుడు పాచకుఁడైనజాడ యి
ట్లెఱిఁగి యెఱుంగనట్టి [illegible] । నిజముఁ బోల్వఁగ రమ్ము రాఘవా.

ఉ. చిన్నటినాఁటనుండి నినుఁ । జిత్తమునన్ భజియించువాఁడనే
నెన్నఁడు నన్యులాడి మొగి । నొక్కటి కనుంగొన కున్నవాఁడనే
నన్నది తా దటంచనని । యన్యుఁడ నేని దృఢవ్రతంబునం
దున్నజనుండ నేని నను । నుత్తమలోకము లొందఁ జేయవే.

వ. అని ప్రార్థించుచు నాఁడు భుజింపక రామమంత్రంబు జపించుచు జాగరణంబు చేసె నంత మఱునాఁడు.

చ. పురజనులెల్లఁ గూడి వినఁగా । భూసురు చెంతకు వచ్చి మ్రొక్కుచున్
సురలకు దర్శనం బొసఁగఁ । జూడనిశ్రీహరి నిన్ను నీకుఁ గాఁ
గరము మనుష్య దర్శనము । గల్గఁగఁ జేయుటె కాక దాస్యమున్
గనము [illegible] । కానొకమర్త్యుఁడవే తలంపఁగన్.

వ. అని యభినందించి యంత నతండు గాలత్రయంబునఁ దనకుఁ బంచాశత్సంవత్సరంబులు పైఁబడి రోగం బంకురించినప్పుడు కించిత్కాలంబునఁ బంచత్వంబు నొందఁ గలుగునని నిశ్చయించి తనసత్రం బవిచ్ఛిన్నంబుగ సాగించుసామర్థ్యంబు గలసజ్జనుం డెవ్వాఁడో యని విచారించి.

తే. తనకుఁ [illegible] యోగ్యుఁడు
కలఁడు [illegible] । [illegible]
[illegible] । [illegible]
దైవసంకల్ప మిది యని । తాను వగసె.

వ. అట్లు పత్రిక వ్రాసి యిచ్చి రమణబ్రహ్మచారి స్వర్గంబునకు నిర్గ
మించె నంత.

మ. నరసింహాఖ్యుఁడు సత్రిభారము నొగిం । దాఁ బూని దానిం గడుం
బరఁగం జేసియు దాని కై తనదుగా । మం బిచ్చియుం దానిలో
హరలింగంబుఁ బ్రతిష్ఠ సేసియును ని । త్యం బెందఱే వచ్చినన్
బరమాన్నంబు భుజింపఁ జేయుచు జగ । త్ప్రఖ్యాతి వర్ధిల్లెడున్.

వ. ఇది భద్రాచలరామచరిత్రంబు.

క. అని చెప్పిన విని శౌనక
మునిముఖ్యులు సంతసించి । పొగడిరి సూతున్.
జనులార! దీని వ్రాసిన
వినినఁ సర్వార్థసిద్ధి । వెస లభియించున్.

ఆశ్వాసాంతము.

మ. కనులారం గని భద్రశైలమున నే । కృష్ణుం గ్రొలుశ్రీరామభ
క్తుని వృత్తాంత మనంతయు న్వాని జగ । త్పూజ్యప్రబంధాళిఁ బొ
ల్చినమార్గంబును సంతరించియును నే । సిద్ధార్థమాఘంబునన్
దినరం జేసితి నీప్రబంధము బుధా । నందంబునం బొందగన్.

మాలిని. నిరుపమగుణభూషా । నిత్యకళ్యాణతోషా
సరససుకవిపోషా । సర్వపాపాబ్ధిశోషా
సురరిపుకృతపోషా । శుద్ధపర్యంకశేషా
గురుకృతమునివేషా । క్షోణికన్యావిశేషా.

గద్యము.

ఇది శ్రీమద్రఘునాథనాభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాద కృష్ణమూర్తి
కవిరాజప్రణీతం బయినశ్రీభద్రాచల
రామచరిత్రం బనుమహాప్రబం
ధంబునందు సర్వంబును
షష్ఠాశ్వాసము

శ్రీ శ్రీ శ్రీ.

